ఏపీలోనే ప్రజల వద్దకు ప్రభుత్వ సేవలు

- నిడదవోలు ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు
- సత్యవాడలో పలు అధికారిక కార్యక్రమాలు



సత్యవాడలో సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు

ఉండ్రాజవరం: దేశంలో మరెక్కడా లేని విధంగా మన రాష్ట్రంలోనే ప్రభుత్వ సేవలు ప్రజల ఇంటి వద్దకే అందుతున్నాయని నిడదవోలు ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు అన్నారు. మండలంలోని సత్యవాడ గ్రామంలో రూ.40 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని, రూ.23.94 లక్షలతో నిర్మించిన రైతుభరోసా కేంద్రం భవనాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. అలాగే జల్‌జీవన్ మిషన్ కింద రూ.70 లక్షల వ్యయంతో అదే గ్రామంలో నిర్మించే పైపులైన్లు, కళాయిల ఏర్పాటు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ప్రతి పని కోసం మండల కేంద్రాలకు, జిల్లా కేంద్రాలకు వెళ్లాల్సి వచ్చేదన్నారు. ఇప్పుడు గ్రామ సచివాలయాలకు వెళితే చాలు పనులు జరుగుతున్నాయన్నారు. రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆశయమన్నారు. రైతులకు మేలు జరిగేలా రైతు భరోసా, సున్నా వడ్డీ, ఉచిత పంటల బీమా వంటి అనేక పథకాలను అమలు చేస్తున్నారన్నారు. గ్రామంలోని ఇద్దరు లబ్ధిదారులకు ఓటీఎస్ పట్టాలు, మరో ముగ్గురికి జగనన్న కాలనీలో ఇళ్ల పట్టాలను ఎమ్మెల్యే అందజేశారు. వైద్యం కోసం సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.5 లక్షల చెక్కును మంతెన గీత అనే లబ్ధిదారుకు ఆయన అందజేశారు.

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

సత్యవాడ ఉన్నత పాఠశాలలో ఆ పాఠశాలకు చెందిన 60 మంది, వడ్లూరు ఉన్నత పాఠశాలకు చెందిన 38 మంది ఎనిమిదో తరగతి విద్యార్థులకు బైజూస్ కంటెంట్‌తో కూడిన ట్యాబ్‌లను ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు నందిగం భాస్కరరామయ్య, ఎంపీపీ పాలాటి యల్లారేశ్వరి, సర్పంచ్ ఇందుకూరి దేవీభార్గవి, జేసీఎస్ మండల కన్వీనర్ కఠారి సిద్ధార్థరాజు, ఎంపీటీసీ సభ్యురాలు ఇసుకపల్లి ప్రభావతి, సొసైటీ అధ్యక్షుడు పీపీ సుబ్బరాజు, ఎంపీడీవో బీఆర్‌కే రాజు, ఎంఈవో సక్సేనా రాజు, ఏవో విశ్వాసరావు, పెనుమత్స గణపతిరాజు, మరపట్ల ధనలక్ష్మి, నడుంపల్లి జానకీ రామరాజు తదితరులు పాల్గొన్నారు.

పేరు మార్పు

[illegible]

ప్రజా ప్రయోజనాలకే గడప గడపకూ..

- ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు
- మోర్త పంచాయతీలో పర్యటన

ఉండ్రాజవరం: ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు గడపగడపకూ మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని నిడదవోలు ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు అన్నారు. మండలంలో మోర్త గ్రామంలో పంచాయతీ ఏరియా, 8 వార్డులలో శనివారం ఆయన సొసైటీ అధ్యక్షుడు ఆలపాటి నరేంద్ర ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి సంక్షేమాన్ని వివరిస్తూ, సమస్యలు తెలుసుకున్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం గత నాలుగున్నరేళ్లుగా అమలు చేసిన సంక్షేమ పథకాలను, అభివృద్ధి పనులను వివరించారు. పార్టీలకు అతీతంగా పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ చిటికెన సుజని, వైఎస్సార్‌సీపీ గ్రామశాఖ అధ్యక్షుడు చిటికెన సూరిబాబు, వీరవల్లి సుబ్బారావు, గ్రంధి బాపూజీ, తిరువు సూర్యనారాయణ, చిటికెన హరనాథ్ తదితరులు పాల్గొన్నారు.

దూబచర్లలో రైతు దినోత్సవం



రైతు కాసాని బాలగంగాధరరావును సత్కరిస్తున్న దృశ్యం

నల్లజర్ల: రైతు దినోత్సవాన్ని శనివారం దూబచర్ల గ్రామంలోని సంఘమిత్ర స్కూల్లో నిర్వహించారు. తక్కువ ఖర్చుతో అధిక పంట దిగుబడులు సాధిస్తున్న ఆదర్శ రైతు, దూబచర్ల ఉప సర్పంచ్ కాసాని బాలగంగాధరావు (బాటయ్య)ను సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో పంటలకు గిట్టుబాటు ధర లభిస్తుందన్నారు. అంతేగాకుండా ధరను కూడ రైతులే నిర్ణయించే అవకాశం ఉందన్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా ఆరోగ్యకరమైన పంటలు పండించడంతో పాటు నేల సారాన్ని కాపాడుకోవచ్చన్నారు. స్కూల్ డైరెక్టర్ అంబటి శ్రీనివాసరావు మాట్లాడుతూ మాజీ ఉప ప్రధాని చరణ్‌సింగ్ పుట్టినరోజు(డిసెంబరు 23)ను జాతీయ రైతు దినోత్సవంగా నిర్వహిస్తున్నారన్నారు. సర్పంచ్ తాడిగడప బాలయ్య, పంచాయతీ కార్యదర్శి బి.రత్నం, హెచ్‌ఎం గిరికుమార్ పాల్గొన్నారు.

మద్యం, సారా విక్రయిస్తున్న ఇద్దరి అరెస్టు

గోపాలపురం: అనుమతి లేకుండా మద్యం, సారా విక్రయిస్తున్న మండలంలోని ఇద్దరిని ఎస్‌ఈబీ పోలీసులు అరెస్టు చేశారు. గోపవరం గ్రామానికి చెందిన బొర్రా రామకృష్ణను అరెస్టు చేసి, అతడి వద్ద నుంచి 12 మద్యం సీసాలు, రాంపాలెం గ్రామానికి చెందిన వనమ బంగార్రాజును అరెస్టు చేసి అతడి వద్ద నుంచి ఆరు లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నట్టు ఎస్‌ఈబీ దేవరపల్లి సీఐ డి.సుధ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వారిద్దరినీ కొవ్వూరు కోర్టులో హాజరు పరచగా, న్యాయమూర్తి రిమాండ్ విధించినట్టు సీఐ తెలిపారు.

यूनियन बैंक Union Bank of India — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ప్రాంతీయ కార్యాలయం, భీమవరం, ప.గో.జిల్లా

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 (6) నిబంధనలతో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఈ వేలం అమ్మకం నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు 15 రోజుల అమ్మకం నోటీసు

[illegible] ... తేది.11.01.2024 ఆన్‌లైన్ ఈ-వేలం ద్వారా అమ్మకం చేయుటకు నిర్ణయించినారు. ...

బుధవారం మార్కెట్ బ్రాంచ్, భీమవరం — ఫోన్ : 08816-234189

1) ఋణగ్రహీత : శ్రీ ఆకుల బాలాజీ గణేష్, తండ్రి : సత్యనారాయణ, ... బకాయి మొత్తం : రూ.27,74,132.80/- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు. ... రిజర్వు ధర : రూ.13,07,000/- ధరావత్తు : రూ.1,30,700/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.14,000/-

2) ... రిజర్వు ధర : రూ.45,58,000/- ధరావత్తు : రూ.4,55,800/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.46,000/-

3) ... రిజర్వు ధర : రూ.6,67,000/- ధరావత్తు : రూ.66,700/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.7,000/-

4) ... రిజర్వు ధర : రూ.26,10,000/- ధరావత్తు : రూ.2,61,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.27,000/-

5) ... రిజర్వు ధర : రూ.8,23,000/- ధరావత్తు : రూ.82,300/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.9,000/-

6) ... రిజర్వు ధర : రూ.28,19,000/- ధరావత్తు : రూ.2,81,900/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.29,000/-

తణుకు బ్రాంచ్ — ఫోన్ నెం.08819-228699, 223299

7) ... రిజర్వు ధర : రూ.18,59,000/- ధరావత్తు : రూ.1,85,900/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.19,000/-

8) ... రిజర్వు ధర : రూ.4,56,19,000/- ధరావత్తు : రూ.45,61,900/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.4,57,000/-
... రిజర్వు ధర : రూ.56,38,000/- ధరావత్తు : రూ.5,63,800/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.57,000/-
... రిజర్వు ధర : రూ.5,23,87,000/- ధరావత్తు : రూ.52,38,700/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.5,24,000/-

పాలకొల్లు బ్రాంచ్ — ఫోన్ : 08814-224482

9) ... బకాయి మొత్తం : రూ.48,34,127.36 పై. + వడ్డీ మరియు ఇతర ఖర్చులు. ... రిజర్వు ధర : రూ.74,06,000/- ధరావత్తు : రూ.7,40,600/- బిడ్ పెంపుదల : రూ.75,000/-

10) ... రిజర్వు ధర : రూ.24,29,000/- ధరావత్తు : రూ.2,42,900/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.25,000/-

11) ... రిజర్వు ధర : రూ.24,49,000/- ధరావత్తు : రూ.2,44,900/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.25,000/-

12) ... రిజర్వు ధర : రూ.25,46,000/- ధరావత్తు : రూ.2,54,600/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.26,000/-

ఇలపకుర్రు బ్రాంచ్ — ఫోన్ : 08814-2255444

13) ... రిజర్వు ధర : రూ.10,19,000/- ధరావత్తు : రూ.1,01,900/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.11,000/-

ఇ-వేలం తేది మరియు సమయం: 11.01.2024 మ.12.00 గం.నుండి సా.5.00 గం.వరకు (10 నిముషాల అపరిమిత కాల పొడిగింపుతో)

... https://ibapi.in ... www.unionbankofindia.co.in ... ఇ-వేలం పోర్టల్: www.mstcecommerce.com

ఈ ప్రకటన పై లోనుకు సంబంధించిన ఋణగ్రహీత(ల)కు, హామీదారు(ల)కు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) రూల్ 9(1)ల క్రింద పైన తెలిపిన తేదీన వేలం అమ్మకం జరుపబడునని తెలియచేస్తూ ఇచ్చిన ప్రకటనగా కూడా పరిగణించవలెను.

తేది : 22.12.2023, ప్రదేశం : భీమవరం — సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक Union Bank of India — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఋణ వసూలు శాఖ, డి.నెం.9-15-1/1, వెంకట రమణ షాపింగ్ కాంప్లెక్స్, లక్ష్మీ నారాయణ థియేటర్ దగ్గర, తాడేపల్లిగూడెం-534102. ఫోన్ : 08818-225625, ఇ-మెయిల్ : arb.tadepalligudem@unionbankofindia.bank

ఇ-వేలం అమ్మకం ప్రకటన (స్థిరాస్తుల అమ్మకం కొరకు)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) తో చదువబడే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఈ వేలం అమ్మకం నోటీసు

[illegible] ... www.mstcecommerce.com ... తేది.11-01-2024 న ఆన్‌లైన్ ఈ-వేలం ద్వారా అమ్మకం చేయుటకు నిర్ణయించినారు. ...

1) ఋణగ్రహీత : 1) శ్రీమతి గిడుతురి లక్ష్మి ఆయుక్త్రీ, ... బకాయి మొత్తం: రూ.23,97,126/- + ఒప్పంద రేటు ప్రకారం తదుపరి వడ్డీతో పాటు ఇతర ఖర్చులు. ... రిజర్వు ధర : రూ.16,50,000/- ధరావత్తు : రూ.1,65,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.19,000/-

2) ... రిజర్వు ధర : రూ.20,59,000/- ధరావత్తు : రూ.2,05,900/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.21,000/-

3) ... రిజర్వు ధర : రూ.26,78,000/- ధరావత్తు : రూ.2,67,800/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.27,000/-

4) ... రిజర్వు ధర : రూ.12,67,000/- ధరావత్తు : రూ.1,26,700/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.13,000/-

5) ... రిజర్వు ధర : రూ.55,00,000/- ధరావత్తు : రూ.5,50,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.55,000/-

6) ... రిజర్వు ధర : రూ.45,74,000/- ధరావత్తు : రూ.4,57,400/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.50,000/-

7) ... రిజర్వు ధర : రూ.1,04,66,730/- ధరావత్తు : రూ.10,46,700/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.1,00,000/-

ఇ-వేలం తేదీ మరియు సమయం: 11.01.2024 మ.12.00 గం. నుండి సా. 5.00 గం.వరకు (10 నిముషాల అపరిమిత కాల పొడిగింపుతో) ధరావత్తు సమర్పణ చివరి తేది:10.01.2024 సా. 4.00 గం.వరకు

... https://www.ibapi.in, www.mstcecommerce.com ... www.unionbankofindia.co.in ... మొబైల్ నెం.98818-225625, ఇ-మెయిల్ : arb.tadepalligudem@unionbankofindia.bank ...

తేది : 21.12.2023, ప్రదేశం : తాడేపల్లిగూడెం — సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఋణ వసూలు శాఖ, తాడేపల్లిగూడెం